వైకుంఠ ఏకాదశి గోడపత్రిక ఆవిష్కరణ

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

గజ్వేల్, జనవరి 7: భద్రాచలం దేవస్థానంలో ఈ నెల 10న నిర్వహించే వైకుంఠ ఏకాదశి(ముక్కోటి ఏకాదశి)కి సంబంధించిన కరపత్రాలు, గోడపత్రికను ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి మంగళవారం ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామకోటి లిఖింపజేస్తున్న ఆధ్యాత్మిక సేవలను దేవాలయం వారు గుర్తించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో రామకోటి రామరాజు, సామాజిక సమరతవేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఆకుల నరేశ్ బాబు, రామచంద్రం, శ్రీనివాస్, మెట్రాములు, మల్లేశం, నర్సింహులు పాల్గొన్నారు.

గురుబ్రహ్మ అవార్డు అందుకున్న విజయ్‌కుమార్

విజయ్‌కుమార్‌ను అభినందిస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు

చేర్యాల, జనవరి 7 : మండలంలోని నాగపురి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు అందె విజయ్‌కుమార్ గురుబ్రహ్మ రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపికయ్యారు. మదర్‌థెరిస్సా సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ విశాఖపట్నం వారు తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ప్రకటించిన అవార్డులో విజయ్‌కుమార్ ఎంపికకావడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఆంగ్ల ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ విద్యా రంగం, సామాజికంగా పేదలకు అందిస్తున్న సేవలను గుర్తించి గురుబ్రహ్మ అవార్డు అందుకున్న విజయ్‌కుమార్‌ను పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం ఐలయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, నిరూపమ,పద్మ, మనోజ్‌కుమార్, మాధవి, ప్రకాశ్‌రెడ్డి, యాదగిరి, స్వర్ణకుమార్, కనకలింగం,రాజేశ్వరి, ఫహీమాసుల్తానా,శ్రీధర్, ఉమర్‌స్వామి పాల్గొన్నారు.

కాంగ్రెస్ మోసంపై ఆగ్రహజ్వాల

సిద్దిపేట: సిద్దిపేట– కామారెడ్డి రహదారిపై రాఘవపూర్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, రైతులు

నారాయణరావుపేట: లక్ష్మీదేవిపల్లిలో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, రైతులు

సిద్దిపేట నియోజకవర్గం వ్యాప్తంగా ధర్నా, రాస్తారోకో చేసిన రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు

సిద్దిపేట అర్బన్: బూర్గుపల్లిలో నిరసన తెలియజేస్తున్న రైతులు

సిద్దిపేట, జనవరి 7: ఎలాంటి షరతులు లేకుండా అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి రైతుకు ఎకరాకు రూ.15 వేల రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులు సిద్దిపేట రూరల్ మండలం రాఘవపూర్ వద్ద ముస్తాబాద్ సిద్దిపేట రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుడా మాజీ చైర్మన్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల్లో భాగంగా రైతులకు రైతు భరోసా పథకంతో రూ.15 వేలు ఇస్తానని చెప్పి నేడు రూ. 12000 ఇస్తామనడం రైతులను మోసగించడమేనన్నారు. మాజీ ఎంపీపీ శ్రీదేవీచందర్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు ఎర్ర యాదయ్య, రైతు బంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు,మాజీ ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

రైతుభరోసాపై రేవంత్ సర్కార్ మాట తప్పింది

సిద్దిపేట అర్బన్, జనవరి 7 : రైతుభరోసా పై రేవంత్ ప్రభుత్వం మాట తప్పిందని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఇచ్చిన పిలుపు మేరకు మండల పరిధిలోని బూర్గుపల్లిలో రైతులు, బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం

నంగునూరు: తహసీల్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు, రైతులు

చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రైతులకు రూ.15000 ఇస్తామని చెప్పి గద్దెనెక్కి మాట తప్పి రైతులను మోసం చేసిందన్నారు. రైతులందరికీ పంటరుణమాఫీ చేస్తామని, పండించిన ప్రతి పంటకు బోనస్ ఇస్తామని వాగ్దానం చేసి మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కమలాకర్‌రావు, పలువురు రైతులు పాల్గొన్నారు.

లక్ష్మీదేవిపల్లిలో..

నారాయణరావుపేట, జనవరి 7 : లక్ష్మీదేవిపల్లిలో బీఆర్ఎస్ నాయకులు, రైతులు సిద్దిపేట–ముస్తాబాద్ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. మాజీ ఎంపీపీ బాలకృష్ణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎల్లయ్య పాల్గొన్నారు.

నంగునూరులో

నంగునూరు, జనవరి 7 : అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు చేయాలని డిమాండ్ చేస్తూ నంగునూరు తహసీల్ కార్యాలయం ఎదుట రైతులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు నిరసన చేపట్టారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు జాప శ్రీకాంత్ రెడ్డి, రాగుల సారయ్య, మహిపాల్‌రెడ్డి, వేణు, లక్ష్మారెడ్డి, పురేందర్, కృష్ణారెడ్డి, నాగేంద్రం పాల్గొన్నారు.

జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు కనకలక్ష్మి

చేర్యాల, జనవరి 7 : అస్సాం రాష్ట్రంలోని గౌహతిలో ఈ నెల 10 నుంచి 13వ తేదీ వరకు జరిగే సీనియర్ మెన్ అండ్ ఉమెన్ నేషనల్ బీచ్ హ్యాండ్ బాల్ పోటీలకు మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన తాటిపాముల కనకలక్ష్మి ఎంపికైనట్లు ఉమ్మడి మెదక్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు మెరుగు శ్రీనివాస్, కార్యదర్శి మొహ్మద్ రఫత్ ఉమర్ తెలిపారు. మంగళవారం పట్టణంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల జరిగిన వివిధ పోటీల్లో ప్రతిభ చూపించిన కనకలక్ష్మి మెదక్ ఉమ్మడి జిల్లా నుంచి జాతీయ స్థాయి పోటీలో పాల్గొననున్నట్లు తెలిపారు. రాజు, సన్నీ,కుమార్, రమేశ్ ఉన్నారు.

మొక్కజొన్న పంట ధ్వంసం

అడవిపందులు ధ్వంసం చేసిన రాంరెడ్డి మొక్కజొన్న పంట

చేర్యాల, జనవరి 7 : మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన జంబుల రాంరెడ్డి అనే రైతుకు చెందిన రెండు ఎకరాల మొక్కజొన్న పంటను అడవి పందులు సోమవారం రాత్రి ధ్వంసం చేశాయి. ఉదయం పూట మొక్కజొన్న పంటను కాపాడేందుకు రైతు అక్కడే కాపలి ఉండి రాత్రి ఇంటికి వచ్చి వేకువజామునే వ్యవసాయ బావి వద్దకు వెళ్లి చూసే సరికి అడవి పందుల గుంపు రెండు ఎకరాల మొక్కజొన్న పంటను పూర్తి ధ్వంసం చేశాయి. ఈ ఘటనలో రైతు రాంరెడ్డి రూ.45వేల మేరకు ఆర్థికంగా నష్టపోయాడు. కొన్ని రోజులుగా అడవిపందులు గుంపులు గుంపులుగా సంచరిస్తూ వ్యవసాయ క్షేత్రాల వద్ద రైతులను భయాందోళనకు గురి చేస్తున్నాయి.అటవీశాఖ అధికారులు రైతుల పంటలు కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని, రైతు రాంరెడ్డికి ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.

రేబర్తిలో ...

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 7 : మద్దూరు మండలంలోని రేబర్తిలో గుర్తుతెలియని వ్యక్తులు వరి నారుకు గడ్డి మందు కొట్టడంతో ఐదు ఎకరాల వరి పంట ధ్వంసమైన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. బాధితుడు వంగపల్లి కనకయ్య తెలిపిన వివరాల ప్రకారం వారం రోజుల క్రితం ఐదు ఎకరాల్లో వరి నాటు వేశాడు. వరిపై గురు తెలియని వ్యక్తులు గడ్డి మందు కొట్టడంతో మొత్తం పంట చనిపోయిదని, సుమారు 1.50లక్షల నష్టం వాటిల్లిందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

మిరుదొడ్డిలో గొల్ల స్వామి కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న తోటి మిత్రులు

గొల్లపల్లిలో మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

మిరుదొడ్డి, జనవరి 7 : మిరుదొడ్డి టౌన్‌కు చెందిన గొల్ల స్వామి అనే యువకుడు విదుదాఘాతంతో ఇటీవల మృతి చెందాడు. మృతుడు స్వామితో 2005-06 విద్యా సంత్సరంలో టెన్త్ విద్యను అభ్యసించిన తోటి విద్యార్థులు మంగళవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.41 వేల ఆర్థికసాయం అందజేశారు. తోటి మిత్రులు దేవరాజు, నరేశ్, యాద లింగం, స్వామి, కుమార్, నాగరాజు, పరశురాములు, ప్రసాద్, నర్సింహులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ...

జగదేవపూర్,జనవరి7: నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన మండలంలోని గొల్లపల్లికి చెందిన కొమ్మట లక్ష్మి (60) కుటుంబ సభ్యులను రజక సంఘం మండల అధ్యక్షుడు ఎల్లేశ్ పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. శ్రీనివాస్, రాచకొండయాదగిరి, దుర్గయ్య, గణేశ్, తిరుపతి, వెంకటయ్య పాల్గొన్నారు.

వరిపాలం పరిశీలన

పెద్ద మాసాన్‌పల్లిలో వరిపొలాన్ని పరిశీలిస్తున్న ఏవో నాగార్జున

తొగుట, జనవరి 7 : వరి పంటలో పైపాటుగా కాంప్లెక్స్ ఎరువులు వాడవద్దని తొగుట ఏవో నాగార్జున రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని పెద్దమాసాన్‌పల్లిలో వరిపొలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భాస్వరాన్ని దుక్కిలో చివరి రోజు, వరి నాటిన 5 రోజుల లోపు వేయాలని సూచించారు. వరినాటు వేసిన 12,15 రోజులలోపు 35 కిలోల యూరియాలో 15 కిలోల పొటాష్‌ను కలిపి వేయడంతో పిలకలు వస్తాయన్నారు. వరి పంటకు యూరియాలో కలుపు, పురుగుల మందులు కలిపి వాడడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదన్నారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక ఆదాయం

తీగల్‌లో ఆయిల్‌పామ్‌తోటలను పరిశీలిస్తున్న అధికారులు

జగదేవపూర్,జనవరి7: ఆయిల్‌పామ్ సాగుతో అధిక ఆదాయం పొందవచ్చని ములుగు సహాయ వ్యవసాయ సంచాలకుడు అనిల్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని తీగల్‌లో రైతు మల్లేశం సాగు చేస్తున్న ఆయిల్‌పామ్ సాగుతో పాటు అంతర పంట కూరగాయలు, ఆకుకూరల సాగును మండల వ్యవసాయాధికారి వసంతరావుతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్‌పామ్ తోటల సాగుకు ప్రభుత్వం పలు రాయితీలు అందిస్తున్నదని సూచించారు. అంతకు ముందు తీగల్ రైతు వేదికలో యాసంగి మొక్క జొన్న సాగుపై రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏఈవోలు ఖలీల్, భాను, కిరణ్, కృష్ణమూర్తి, కవిత పాల్గొన్నారు.

ధర్మారంలో సోషల్ ఆడిట్

ధర్మంలో ఇందిరమ్మ ఇంటి సర్వే చేస్తున్న అధికారులు

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 7 : మద్దూరు మండలంలోని ధర్మారంలో మంగళవారం 2023-24 ఉపాధిహామీ పథకం సోషల్ ఆడిట్ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా 2023-24లో జరిగిన పనులు, ఖర్చుల వివరాలను గ్రామసభలో వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేసిన వాటిలో ఎంపీడీవో లాగిన్‌లో వచ్చిన 5శాతం ఇండ్లను అధికారులు సూపర్ చెక్ చేశారు. ఎస్ఆర్‌పీ రమేశ్, డీఆర్‌పీ కిరణ్, టెక్నికల్ అసిస్టెంట్ వెంకటమ్మ పాల్గొన్నారు.

విద్యార్థులకు మాక్ పోలింగ్

కొండాపూర్ జడ్పీ పాఠశాలలో మాక్ పోలింగ్‌లో పాల్గొన్న విద్యార్థులు

మిరుదొడ్డి, జనవరి 7 : మండలంలోని కొండాపూర్ జడ్పీ పాఠశాలలో మంగళవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పోటీలో నిలబెట్టి గ్రామాల్లో సర్పంచ్, వార్డు సభ్యులను ఎన్నుకునే విధానంపై ఎన్నికలు ఎలా జరుగుతాయే ప్రత్యేక్షంగా వారి చేతనే ఎన్నికలు జరిపించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు, కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్లు అప్పగింత

సిద్దిపేట టౌన్,జనవరి 7 : పోగొట్టుకున్న ఫోన్లను అధునాతన టెక్నాలజీని వినియోగించి పోలీసులు స్వాధీనం చేసుకొని బాధితులకు మంగళవారం అప్పగించారు. సిద్దిపేట టూటౌన్ సీఐ ఉపేందర్ వివరాల ప్రకారం..గజ్వేల్,సిద్దిపేటకు చెందిన పలువురు సర్కిల్ పరిధిలో ఫోన్లను పోగొట్టుకున్నారు.ఈ మేరకు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ పోర్టల్‌లో పోలీసులు పూర్తి వివరాలు నమోదు చేశారు. పోగొట్టుకున్న ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకొని సీఐ ఉపేందర్ బాధితులకు అందజేశారు.

12 నుంచి 13 వరకు కబడ్డీ, వాలీబాల్ పోటీలు

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 7:ధూళిమిట్ట స్పోర్ట్స్‌క్లబ్ 4వ వార్షికోత్సవంతో పాటు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 12 నుంచి 13 వతేదీ వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలో ఉమ్మడి వరంగల్, కరీంనగర్, మెదక్ జిల్లాలతో పాటు ఇతర జిల్లాల నుంచి ఆహ్వానిత జట్లు పాల్గొననున్నట్లు తెలిపారు. పోటీలో పాల్గొనే క్రీడాకారులు ఈ నెల 10వ తేదీలోపు తమ జట్ల వివరాలు నమోదు చేయించుకోవాలన్నారు. కబడ్డీ పోటీలో ప్రథమ బహుమతి రూ. 20వేలు, ద్వితీయ బహుమతి రూ. 15వేలు. తృతీయ బహుమతి రూ. 10వేలు, నాలుగో బహుమతి రూ. 5వేలు, వాలీబాల్ ప్రథమ బహుమతి రూ. 15వేలు, ద్వితీయ బహుమతి కింద రూ. 10వేల నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. పోటీలో పాల్గొనే జట్లు ప్రవేశ రుసుం కింద రూ. 1000 చెల్లించాలన్నారు. పూర్తి వివరాలకు వాలీబాల్ పోటీల కోసం గణేశ్ సెల్: 8074041313, అనిల్ సెల్: 9010257648, గోపి సెల్: 7013542077, కబడ్డీ పోటీల కోసం సతీశ్ సెల్: 9550028624, లింగం సెల్: 9505853073, రాజుసెల్: 9705957134 నంబర్లలో సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

ఉత్తమ స్కూల్‌గా ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాల

హైదరాబాద్‌లో అవార్డు అందుకుంటున్న ఇందిరానగర్ పాఠశాల ఉపాధ్యాయులు

సిద్దిపేట అర్బన్, జనవరి 7 : హైబిజ్ టీవీ ఎడ్యుకేషన్ ఎక్స్‌లెన్స్ అవార్డ్స్ 2024లో భాగంగా సిద్దిపేట పట్టణంలోని ఇందిరానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిల్లా ఉత్తమ పాఠశాలగా ఎంపికైంది. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లోని నోవాటెల్ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో శాంతాబయోటిక్స్ చైర్మన్ శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, మల్లారెడ్డి కళాశాల వైస్ చైర్మన్ ప్రీతిరెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యుడు బూర నర్సయ్యగౌడ్ చేతుల మీదుగా ఇందిరానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజ ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయుడు శ్రీనాకర్‌రెడ్డి అవార్డును స్వీకరించారు. ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాలకు అవార్డు రావడంపై ప్రధానోపాధ్యాయుడు రాజప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేసింది.

విద్యారంగంపై ప్రభుత్వం చిన్నచూపు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్వీ నాయకులు

సిద్దిపేట, జనవరి 7: విద్యారంగంపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తున్నదని బీఆర్ఎస్వీ పట్టణ అధ్యక్షుడు మహిపాల్ గౌడ్, చిన్నకోడూరు మండల అధ్యక్షుడు గుజ్జ రాజు అన్నారు. మంగళవారం సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ గురుకులాల్లో విద్యార్థులు ఫుడ్‌పాయిజన్ వల్ల అనారోగ్యానికి గురై దవాఖానలో చికిత్స పొందుతుంటే ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. రేవంత్‌రెడ్డి సర్కార్ నిర్లక్ష్యం వల్లనే గురుకులాల్లో వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నాయన్నారు. ఇప్పటి వరకు ముఖ్యమంత్రి విద్యార్థుల పట్ల కనీసం బాధ్యత లేకుండా సమీక్ష నిర్వహించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంపై సమీక్ష నిర్వహించాలన్నారు. సమావేశంలో యువకులు పడిగే లింగం, భానుచందర్, గొల్లపల్లి రాజశేఖర్‌రెడ్డి, మన్నే ఆనంద్, ఎలుక అనిల్, చందు పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డి

గజ్వేల్, జనవరి 7: రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేయకుంటే ఆరు నెలల్లో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్‌రెడ్డి అన్నారు. గజ్వేల్‌లో మంగళవారం నిర్వహించిన పీఆర్టీయూ జిల్లా సమావేశానికి వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయ, ఉద్యోగులకు పీఆర్సీ రావాల్సి ఉందని మెరుగైన పీఆర్సీ ఇప్పుడే విధంగా కృషి చేస్తామన్నారు. హెల్త్‌కార్డులు లేకుండా ఉద్యోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, త్వరలోనే భేషరతుగా అన్ని కార్పొరేట్ దవాఖానల్లో వైద్యం ఉచితంగా అందేలా హెల్త్‌కార్డులు ఇప్పిస్తామన్నారు. గురుకులాల టైంటేబుల్, మోడల్ పాఠశాల జీరో వన్ జీరో మొదలుకొని అనేక సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారం కోసం ఉద్యమం చేపడుతామన్నారు. సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేలా చూస్తామన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్‌రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శశిధర్‌శర్మ, మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి, గుండు లక్ష్మణ్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆకుల మావయ్య, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు కరీమొద్దీన్, ఆయా మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, జనవరి 7: సీఎంఆర్ఎఫ్ చెక్కులను గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి చేతుల మీదుగా నియోజకవర్గంలోని 17మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కేసీఆర్ సహకారంతో మంజూరైన చెక్కులను బాధితులకు అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

గురువన్నపేటలో...

కొమురవెల్లి, జనవరి 7 : మండలంలోని గురువన్నపేటకు చెందిన బచ్చల సత్యనారాయణ అనారోగ్యంతో బాధపడుతూ దవాఖానలో చికిత్స పొందాడు. ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.10వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బీఆర్ఎస్ మైనార్టీ మండలాధ్యక్షుడు ఎండీ.అర్షద్ బాధితుడికి అందజేశాడు.

ముబారాస్‌పూర్‌లో పశువైద్య శిబిరం

రాయపోల్,జనవరి 7 : ఉచిత పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సిద్దిపేట పశు వైద్యశాఖ ఏడీ కొండల్ రెడ్డి, చేర్యాల ఏడీ రాజిరెడ్డి,దౌల్తాబాద్ మండల పశు వైద్యాధికారి పరశురాములు అన్నారు.మంగళవారం దౌల్తాబాద్ మండలంలోని ముబారాస్‌పూర్‌లో పశుగణాభివృద్ధి, సమస్త పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా గోపాల మిత్రుల సహాయంతో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో వీఏ రాజిరెడ్డి,వోఎస్ నర్సింహులు పాల్గొన్నారు.

రేబర్తిలో ముగ్గుల పోటీలు

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 7 : మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామపంచాయతీ ఆవరణలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మంగళవారం పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్ మహిళలకు మగ్గులు పోటీలు నిర్వహించారు. అనంతరం ముగ్గుల పోటీలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన మహిళలకు బహుమతులు అందజేశారు.

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

చేర్యాలలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న సీఐ శ్రీను

గజ్వేల్‌లో ప్రయాణికులచే ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంవీఐ క్రిస్టోఫర్

చేర్యాల, జనవరి 7 : వాహనదారులు ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు పాటించాలని సీఐ శ్రీను సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా పట్టణంలోని అంగడి బజారులో తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులతో సీఐ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వాహనాలు నడిపే వారు తప్పక హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు తప్పక సీటు బెల్ట్ ధరించి వాహనం నడిపించాలన్నారు.ప్రమాదం చిన్నదైనా పర్యావసనాలు తీవ్రంగా ఉంటాయన్నారు. మద్యం తాగి వాహనాలు డ్రైవ్ చేయవద్దన్నారు.అతివేగంగా రాంగ్ రూట్లో వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణం కావద్దని సూచించారు. సారథి సభ్యులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో...

గజ్వేల్, జనవరి 7: వాహనదారులు తప్పకుండా రోడ్డు నిబంధనలు పాటించాలని, అప్పుడే గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకుంటారని ఎంవీఐ క్రిస్టోఫర్ అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సావాల్లో భాగంగా వాహనదారులకు రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రయాణికులతో ప్రతిజ్ఞ చేయించారు.

సిద్దిపేటలో

సిద్దిపేట టౌన్,జనవరి 7 : మితిమీరిన వేగం ప్రమాకరమని సిద్దిపేట ట్రాఫిక్ ఏసీపీ సుమన్‌కుమార్ సూచించారు. రోడ్డు భద్రత నిబంధనలపై ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనదారులు హెల్మెట్ తప్పకుండా ధరించాలన్నారు. కార్యక్రమంలో సీఐ ప్రవీణ్‌కుమార్,ఎస్సై గోపాల్‌రెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆకునూరులో పేదలకు దుప్పట్లు పంపిణీ

దుప్పట్లు పంపిణీ చేస్తున్న కృపావరం

చేర్యాల, జనవరి 7 : మండలంలోని ఆకునూరు గ్రామ ఇమ్మానియేల్ గాస్పల్ మందిరంలో మాస్ వెల్ఫేర్ మినిస్ట్రీస్ స్టేట్ కోఆర్డినేటర్ జంగిటి కృపావరం ఆధ్వర్యంలో 100 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కోతి దాసు, మందిర ప్రతినిధులు కోతిపాల్, గడిపే పీటర్, ఖాత చంద్రయ్య, కోడూరి చంద్రయ్య, కోతి బాబు, కోతి మోష, ఎర్రోల్ల సత్యనందం పాల్గొన్నారు.

శుభ్రమైన నీళ్లు అందించాలి

రేబర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో రిజిస్టర్లు తనిఖీ చేస్తున్న అధికారులు

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 7 : మద్దూరు మండలంలోని రేబర్తిలో మంగళవారం విజిలెన్స్,క్వాలిటీ కంట్రోల్ బృందం సభ్యులు సందర్శించారు. గ్రామంలోని మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులతో పాటు మిన్ భగీరథ నీళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలుషితం కాకుండా పరిశుభ్రమైన నీళ్లను అందించాలని సిబ్బందికి సూచించారు. విజిలెన్స్, క్వాలిటీ కాంట్రోల్ డీఈఈ మమత, గోపి, కృష్ణ, ఆర్‌డబ్ల్యూ ఏఈఈ ప్రవీక, పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్, నీళ్ల ఆపరేటర్ బాబా పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

దుబ్బాక,జనవరి 7: అక్బర్‌పేట-భూంపల్లి మండలం రామేశ్వరంపల్